# ఆంధ్రమాత

శ్రీ లింపొందగ యావ దాంధ్రజనమాతృస్తన్యతపీ నూత్నతే
జోత్ఫేలామృతమాని, దద్బలవశాత్సౌఖ్యంబునన్ తావకో
ద్యోత్ప్రాప్తనకీర్తిగీతముల నర్థిం గాను నీ పుత్రపు
త్రీలోకమ్మున కేమిఁ దెల్పెదవు సందేశంబు నాంధ్రావనీ!

ఆకస్మాత్తుకపూర్ణచంద్రికలుపూయన్ దుర్గనాచ్ఛాదమా
కాశమ్ముల్ విడిపోవ, నూతనకళోత్కృష్టాప్తిమై మాతృపూ
జాశోభల్ దయివాకు నిశుభదినోత్సాహంబు నిష్ఠించి, నీ
యాశీర్వాదము లిస్తుపుత్రులకు నంబా! యాంధ్రదేవీమణీ!

కోటల్ దేరెడు కాంతిపూరములు నుద్దీపించు ముత్యాల ము
ప్పేటల్ బోలె ద్వదీయకంఠమున శోభింపుల్ నిగారించు, చే
నాటన్ జీవనపోషణల్ గొనని కృష్ణాగౌతమీభద్రలన్
గాటంపుం దమిఁ ద్రావువారె మిడె కాంక్షాక్షీరమాంధ్రావనీ!

ఆచాళుక్యనృపాలరత్నముల పియ్యాన్నుంది, శ్రీకాకుళ
ష్మాచక్రేశులలాలనల్ వడసి, కృష్ణప్రాజ్యసామ్రాజ్యపీ
ఠిచంచజ్జయకన్యతో సరసగోష్ఠిన్ ప్రౌఢవోఁబుచ్చు నీ
ప్రాచీనాభ్యుదయమ్ము నెన్నెదరు గర్వస్ఫూర్తితస్! సుతుల్.

ఉద్యన్మోహనమై, కుమారజనగర్వోద్రేకమై, యాంధ్రలిం
గోద్యానాప్తమనూదయమ్మగు నపనోత్సాహపున్ వేళ, నా

# స్వచ్ఛంద ప్రయాణము

## దివ్యయువతుల సంభాషణము

**సానుమతి**

విడివడుటకోర్వఁజాలని నవీనమనఃప్రణయమ్ములట్లు ప్రో
వుడుల పరస్పరప్రణయమోహానవహా నలలందడంగి వి
చ్చెడుకమలమ్ములట్లు నవె! చేరువఁదోచెడు నేలఁజూడు మ
మ్మడమి విశుద్ధులౌ భరతపుత్రులగాంచినతల్లి నెచ్చెలీ!

చూడనిపారిజాతసుమవల్లరులం దగిలించుకొన్న మీ
నాడలనాకవీథికలు వాడినపూవులవోలె శోభలం
గోల్పడె, భారతీయపృథివీస్థలిసంతయుఁ బ్రాకి నేను తూ
గాడు వసంతగోబిరుదయమ్ముల మిన్నులఁబాడఁగోకిలల్?

వీచీనాదములందు రాగములు పుష్పింపఁగ స్వచ్ఛంద శో
భాచిహ్నంబులు వింతలై నయననిర్వాణమ్ము సందించుచున్
లేచెన్ మంటలవోలె నెల్లెడల; పల్లీపట్టణమ్ముల్ ప్రగా
ఢౌచిత్యమ్ముల వెల్గించెడు సహస్రాల్ జూడు మాయుష్మతీ!

**మధుకర**

జాహ్నవిసేచనమున స్వచ్ఛమ్మైన
జీవనముల హిమాలయశిఖరనీడఁ

